ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

CELL : 9440352036

# స్వర్ణసాగరం

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 166

పేజీలు : 8

గురువారం 27 ఆగస్టు 2026

వెల : 2-00



## తుది దశకు చేరుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు

- ఈ ప్రతిష్టాత్మక పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును (ఫేజ్-1) 2026 ఆగస్టు 31న ప్రారంభించేందుకు సర్వం సిద్ధం
- ముమ్మరంగా సాగుతున్న వెలిగొండ ప్రాజెక్ట్ తుది దశ పనులు
- జలహారతి ఇచ్చేందుకు కాలువలో మెట్ల నిర్మాణం కోసం పొక్లెయిన్‌లతో గుంతలు
- మరో రెండు రోజుల్లో పూర్తి చేయనున్న ప్రాజెక్ట్ తుది దశ పనులు

**అమరావతి, స్వర్ణసాగరం**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును (ఫేజ్-1) 2026 ఆగస్టు 31న ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన ఫీడర్ కాలువ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకుని, యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. ఈ నెల 31న సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనుండటంతో తుది దశ పనులు - మిగతా 3లో

# జనవరి 1 నుంచి సంజీవని



- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కా కార్యాచరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

**అమరావతి, స్వర్ణసాగరం**

రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' ఆరోగ్య సేవలను జనవరి 1 నుంచి అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో ప్రాజెక్టు అమలుతో వచ్చిన ఫలితాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ, సంజీవని ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. డిజిటల్ హెల్త్ రికార్డులు, - మిగతా 3లో



## ఇక స్మార్ట్‌గా ఐటీఐ పాఠాలు

- అందుబాటులోకి 'భారత్ స్కిల్స్ యాప్'
- భారత్ స్కిల్స్ యాప్‌లో ఐటీఐలోని అన్ని విభాగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులోకి
- అప్రెంటిస్‌షిప్ సమాచారంతో పాటు ఫ్యాక్టరీల్లో ఖాళీలు, అర్హతలు తదితర వివరాలు తెలుసుకునే అవకాశం

**అమరావతి, మహానగర్**

ప్రస్తుత తరుణంలో నూతన సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతోంది. విద్యాసంస్థల్లో సైతం ఆ మార్పుల్ని అందిపుచ్చుకుంటున్నాయి. ఈ క్రమంలోనే పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు) కూడా ఒక అడుగు ముందుకేశాయి. - మిగతా 3లో



## నేపాల్‌కు భారత్ సాయం

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ

2

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన



2

## ఏడు రైలు మార్గాలు.. నాలుగు లైన్లుగా విస్తరణ

- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి





## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

## పైపైకి నిత్యావసరాల ధరలు సామాన్యుడికి తిప్పలు

2

- భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు
- ఒక్కో కుటుంబంపై రూ.1,500 వరకు భారం
- జీతం అంతే ఉన్నా ఖర్చులు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామంటున్న సామాన్యులు
- భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు



**అమరావతి, స్వర్ణసాగరం**

ఓ వైపు యుద్ధం, మరోవైపు ఎల్‌నినోను బూచిగా చూపి నిత్యావసరాల ధరలు భారీగా పెంచుతున్నారు. బియ్యం మొదలుకుని పప్పు, బెల్లాల వరకు దేన్ని ముట్టుకున్నా చుక్కలు కనిపిస్తున్నాయని సామాన్యులు బెదిరిపోతున్నారు. ఉల్లి నుంచి వెల్లుల్లి వరకు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఫలితంగా పేద, మధ్య తరగతి కుటుంబాలపై పెనుభారం పడుతోంది. పెరుగుతున్న ధరలతో నెలవారీ బడ్జెట్ తారుమారవుతోంది. అసలు ధరల పెరుగుదలకు కారణాలేంటి సామాన్యుడిపై ఎంత భారం పడుతోంది మార్కెట్‌లో వ్యాపారులు ఏం చెబుతున్నారనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. ఇల్లు అద్దె, పిల్లల చదువులు, విద్యుత్ బిల్లులు, వైద్యం ఇలా ఎన్నో ఖర్చులు. వాటికితోడు నిత్యావసరాల ధరలు పెరగడంతో మధ్య తరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ మరింత భారమవుతోంది. కొద్ది నెలల క్రితం ఉన్న ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా బియ్యం, నూనె, ఉల్లి, పంచదార సహా పలు నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోంది. - మిగతా 3లో



## పోలీసులే ఇలా ఉంటే ప్రజలు ఎవరిని నమ్మాలి?

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- రాష్ట్రంలో అంతా మాఫియానే కనిపిస్తోంది
- అమరావతి పేరుతో బిల్డింగ్‌ల స్కామ్ నడుస్తోంది
- విలువైన భూములను కొల్లగొడుతున్నారు.
- ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అక్రమాలకు పాల్పడుతున్నారు
- వైఎస్సార్‌సీపీ హయాంలో గంజాయిని కట్టడి చేశాం.

**స్వర్ణసాగరం తాడేపల్లి**

కూటమి పాలనలో ఓ వైపు తప్పుడు కేసులు, వేధింపులు కొనసాగుతుంటే.. మరోవైపు రకరకాల మాఫియాలు నడుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో యథేచ్ఛగా నడుస్తున్న దందాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో అంతా మాఫియానే కనిపిస్తోంది. అమరావతి పేరుతో బిల్డింగ్‌ల స్కామ్ నడుస్తోంది. విలువైన భూములను కొల్లగొడుతున్నారు. వీటికి తోడు విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి, - మిగతా 3లో

## పోలీసులే ఇలా ఉంటే ప్రజలు ఇంక ఎవరిని నమ్మాలి?

-మొదటిపేజీ తరువాయి

బెల్ట్ షాపులు అందునా కల్తీ మద్యం రాష్ట్రంలో ప్రతీ చోటా కనిపిస్తోంది. ప్రకాశం జిల్లా అద్దంకిలో జరిగిన ఘటన మరీ దారుణమని వైఎస్ జగన్ అన్నారు. శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో చెప్తోంది.

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అక్రమాలకు పాల్పడుతున్నారు. వాటిల్లో వాటాదారులుగా మారిపోతున్నారు. ప్రకాశం జిల్లా అద్దంకిలో.. మత్తులో పోలీసులే యాక్సిడెంట్ చేసి ప్రజలకు పట్టుబడ్డారు. కారులో గంజాయి, లిక్కర్, ఖాకీ యూనిఫాం దొరికాయి. డ్రైవర్‌తో సహా మరో ఇద్దరూ పోలీసులు మత్తులోనే ఉన్నారు. సీఐ వచ్చి వీడియోలు తీసే జనాల్ని తీయొద్దని బెదిరించారు. అలాంటప్పుడు ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలని, ప్రజలు ఎవరిని నమ్మాలి? అని వైఎస్ జగన్ నిలదీశారు.

పైగా అద్దంకి ఘటనను కవర్‌అప్ చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. పోలీసు అధికారులు ఒక్కొక్కరు ఒక్కోలా ప్రకటనలు చేశారు. వాళ్ల మాటలకు ఎఫ్ఐఆర్‌కు పొంతనే లేదు(ఈ సందర్భంగా దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ, ప్రకాశం ఎస్పీ హర్షవర్ధనరాజుల వేర్వేరు స్టేట్‌మెంట్ల వీడియోలను ప్రదర్శించారు). ఇలాంటి పోలీసులను జైలుకు పంపకుండా.. తప్పుడు సాక్ష్యాలతో కాపాడాలని చూస్తున్నారు. కూటమి పాలనలో అద్దంకి ఘటనే కాదు.. కృష్ణలంక సాయికృష్ణ, విజయవాడ క్రాంతికుమార్ కేసులు ఈ వ్యవస్థలు ఎంతగా దిగజారిపోయాయో చెబుతున్నాయని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో గంజాయిని కట్టడి చేశాం. గంజాయి కేసుల్లో 13,210 మంది అరెస్ట్ చేశాం. 11 వేల ఎకరాల్లో గంజాయి పంటల్ని ధ్వంసం చేశాం.ఆపరేషన్ పరివర్తన్ పేరుతో గిరిజనులను గంజాయి సాగుకి దూరం చేశాం. ప్రత్యేకంగా ఎస్ఐబీని ఏర్పాటు చేశాం అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. ఇప్పుడు.. చంద్రబాబు పాలనలో సర్వం దోపిడీ మయం.. గంజాయి మయం. కూటమి పాలనలో అందరూ కలిసి దందాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలకు ఇంత, చినబాబు.. పెదబాబుకి ఇంత అని వాటేలేసుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో ఒకే ఒక పంటకు గిట్టుబాటు ధర లభిస్తోంది.. అది గంజాయే అని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు.

## పైపైకి నిత్యావసరాల ధరలు సామాన్యుడికి తిప్పలు

-మొదటిపేజీ తరువాయి

'మా ఇంట్లో నలుగురు సభ్యులుంటారు. వీరికి నెలవారీగా బియ్యం, నిత్యావసరాలు జూన్ వరకు రూ.3200 ఖర్చు అవుతుండగా తాజాగా సరకులు, బియ్యం తెస్తే రూ.5,200 ఖర్చు అయింది. ఒక్కసారిగా రూ.2 వేలు అదనపు భారం పడింది.'

'నేను ప్రైవేటు ఉద్యోగిని. నెలకు రూ.23 వేలు జీతం. ఇంట్లో భార్య, ఇద్దరు పిల్లలు ఉంటారు. తాజాగా నిత్యావసరాలు, బియ్యం కలిపి తెస్తే రూ. 4,600 ఖర్చయింది. గతనెల కంటే ఎక్కువ సరకులు కొన్నారా అని చూసుకుంటే ధరలు పెరిగాయని తెలిసింది. గతంలో రూ. 2,500కే అన్నీ వచ్చేవి. జీతం అంతే ఉన్నా ఖర్చులు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం.'

**నియంత్రణ కమిటీకి పట్టదా**

నిన్నమొన్నటి దాకా బియ్యం, నూనెల ధరలే పెరగ్గా తాజాగా పంచదార, బెల్లం ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఇలా ఇంట్లో వాడే ప్రతి సరకుపైనా అదనపు ధర వడ్డించారు. ఒక్క బియ్యం పైనే నలుగురు సభ్యులున్న ఒక్కో కుటుంబంపై నెలకు రూ.450 – 600 వరకు భారం పడుతోంది. ఇలా పెరిగిన నిత్యావసరాల ప్రకారం సగటున రూ.1500 నుంచి రూ.2 వేల వరకు అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో 6.1లక్షల కుటుంబాలు, కృష్ణాలో 4.8 లక్షల కుటుంబాలున్నాయి. నెలకు రూ.1500 భారం పడినా ఎన్టీఆర్ జిల్లా ప్రజలపై రూ.91.5 కోట్లు, కృష్ణా జిల్లా వాసులపై రూ.72 కోట్లు ఆర్థిక భారం పడుతోంది. ఉమ్మడి జిల్లాపై నెలకు రూ.163.5 కోట్ల ఆర్థిక భారం పడుతోంది. నిత్యావసరాల ధరలు ఇష్టారాజ్యంగా పెంచుతున్నా నియంత్రణ కమిటీ కనీసం సమావేశాలు నిర్వహించలేదు.

# వయలేటి వాగు కట్ట, కలుజు ధ్వంసం

## నామకాడు బిట్-2 రైతుల్లో ఆందోళన



భూస్వామి ధ్వంసం చేసిన కలుజు



యంత్రాలతో వాగు కట్టను చదును చేస్తున్న దృశ్యం

**వాకాడు, స్వర్ణసాగరం:** వాకాడు మండలం కప్పవరంపాడు రెవెన్యూ పరిధిలోని వయలేటివాగు కట్ట, దానిపై నిర్మించిన కలుజును ఓ భూస్వామి ధ్వంసం చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు 40 ఏళ్లుగా రైతుల సాగుకు ఆధారంగా ఉన్న ప్రభుత్వ నిర్మాణాన్ని అధికారులకు సమాచారం ఇవ్వకుండా యంత్రాలతో తొలగించడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1990 నుంచి ప్రభుత్వ పరిధిలో ఉన్న ఈ కట్టకు 1995లో పంచాయతీరాజ్ నిధులతో పనులు చేపట్టారు. 2009లో వాకాడు బ్యారేజ్ నిర్మాణం అనంతరం ఇది ఇరిగేషన్ శాఖ పరిధిలోకి వెళ్లింది. 2014లో నీరు-చెట్టు పథకం కింద దాదాపు రూ.25 లక్షల ఇరుగేషన్ నిధులతో రెండు పర్యాయాలు కట్ట, కలుజు నిర్మించారు. ఇప్పుడు ఆ కట్ట, కలుజు తన పట్టా భూమిలో ఉన్నాయని చెబుతూ ఓ భూస్వామి వాటిని తొలగించడంతో నామకాడు బిట్-2 రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ తంతు గత 3 రోజుల నుంచి జరుగున్నా, అడ్డుకోవాల్సిన ఇరుగేషన్, రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రభుత్వ నిర్మాణం తన పట్టా భూమిలో ఉందని భావిస్తే ఆ భూస్వామి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో చర్చించి చట్టబద్ధంగా పరిష్కారం కోరాల్సింది పోయి ఏకపక్షంగా కట్టను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని రైతులు అంటున్నారు. ఈ ఘటనపై ఇరిగేషన్ శాఖ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతుల నుంచి ఫిర్యాదు అందిందని, రెవెన్యూ శాఖ సహకారంతో సర్వే నిర్వహించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు

నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి పెట్టాయి. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లోనూ ఇదే సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే. అయితే నియోజకవర్గాలు, స్థానిక పరిస్థితులు, పార్టీకి ఉన్న బలం, అభ్యర్థుల సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించి టీడీపీతో కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. డిమాండ్లు ఎన్ని ఉన్నా చివరికి మూడు పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఎన్నికలను ఎదుర్కొంటాయని కూటమి నేతలు భావిస్తున్నారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయాన్ని దృష్టిలో పెట్టుకుంటే స్థానిక పోరు కూడా ప్రతిపక్షానికి పెద్ద సవాలుగా మారనుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పునకు కారణమైంది. ఇప్పుడు అదే ఐక్యతను గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు కొనసాగించడం కూటమికి ముఖ్యమైన అంశంగా మారింది.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమిలో విభేదాలు వస్తాయని గతంలో చేసిన అంచనాలు ఫలించకపోవడంతో ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వైసీపీకి ఏర్పడింది.కొంతకాలం క్రితం వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలు నిర్వహించాలనే ఆలోచన కూడా తెరపైకి వచ్చింది. అయితే ఆ స్థాయిలో రాజకీయ అవగాహన ముందుకు సాగలేదు. వామపక్షాలు తమ కార్యక్రమాలతో కొనసాగుతుండగా, వైసీపీ కూడా తన రాజకీయ మార్గంలోనే పయనిస్తున్నట్లు కనిపిస్తోంది.స్థానిక ఎన్నికలను 2024 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చకూడదని వైసీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల కాలంలో రాజకీయ పరిస్థితులు మారాయని, ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. తమకు గతంలో బలమైన పట్టు ఉన్న ప్రాంతాలను నిలబెట్టుకోవడంతో పాటు కూటమికి అనుకూలంగా వెళ్లిన కొన్ని స్థానాల్లో తిరిగి పుంజుకోవాలని వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.అయితే స్థానిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటాయి. అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం, స్థానిక సమస్యలు, సామాజిక సమీకరణాలు, గ్రామ స్థాయి సంబంధాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఈసారి ఎవరి అంచనాలు ఎంతవరకు నిజమవుతాయన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టమవుతుంది.మొత్తానికి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి వర్సెస్ వైసీపీ మధ్య ప్రధాన పోరుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, ఇతర రాజకీయ సంస్థలు పోటీ చేసినా ప్రధాన రాజకీయ దృష్టి మాత్రం ఈ రెండు శిబిరాలపైనే ఉండనుంది. 2024లో కూటమికి వచ్చిన భారీ ఓటు మద్దతును అది ఎంతవరకు నిలబెట్టుకుంటుందో, వైసీపీ తన ఓటు శాతాన్ని ఎంతవరకు పెంచుకుంటుందో ఈ ఎన్నికలు తేల్చనున్నాయి.

**తెరపైకి కులం కార్డు...**

వైసీపీ నేతలు కుటుంబ వివాదాలకు, చేసిన నేరాలకు కులం రంగు పులుముకుంటున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును, అతని కుమారుడిని ఈడీ అరెస్టు చేసింది. లిక్కర్ రవాణా టెండర్లలో వందల కోట్ల అక్రమాలు, దొంగ ఇన్‌వాయిస్‌లు, లగ్జరీ ఆస్తుల కొనుగోలుపై ఆధారాలతో దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకుంటే? దానికి రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాజకీయ కక్ష సాధింపులకు గానీ ముడిపెడుతూ బీసీ రంగు పులిమి బయటపడాలనుకుంటున్నారు.మరొకవైపు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దానయ్య అనే నిరుపేద గొర్రెల కాపరి బీసీ కాదా? ఆ నిరుపేద కుటుంబానికి కనీస సానుభూతి తెలపకపోగా, నిందితుడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఏ తరహా బీసీ ఉద్ధరణకు సంకేతం? బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేసిన నేతలకు బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నేరం చేసింది తమ వర్గం వారైతే ఒక న్యాయం, నిరుపేదలు బాధితులైతే మరో న్యాయమా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

## మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం.

### ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు

**హ్వాళగుంద :** మహ్మద్ ప్రవక్త బోధనలు సర్వమానవాళికి అనుసరణీయమని పలువురు వక్తులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మహ్మద్ ప్రవర్త పుట్టిన రోజైన మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా రాజనగర్,శాలి మసీదు నుంచి పెద్దలు,యువకులు, చిన్నారులు కలిసి కట్టుగా పురవీధుల్లో ఉరిగింపు వెళ్లి ఈద్గా వద్దకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త దాతృత్వం,కరుణ ధార్మిక చింతన సర్వమానవాళి ఐక్యమత్యాని ఆకాంక్షించారని చెప్పారు.మానవాళి ధర్మమార్గంలో,సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రభోధించారన్నారు. అనంతరం ఒకరినొకరు మిలాద్ ఉన్ నబి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫక్రుద్దిన్ సాబ్,ఫజల్ సాబ్,శాలి మస్తాన్,షబ్బీర్,రహంతుల్లా,ఖాసిం,ఖలందర్, హబిబుల్లా,కైఫ్,టిప్పు,వలి భాష, సాయి బీష్



హుస్సేన్ పీరా మహబూబ్ భాష,జావిద్, మౌలా సాబ్,హుసేన్ పీర, సుభాన్,జిలాన్, దాదావలీ,సాబ్ హుసేన్,అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు

-మొదటిపేజీ తరువాయి

ముమ్మరంగా సాగుతున్నాయి. డోర్నాల మండలం గంటవానిపల్లె చెరువు సమీపంలోని ఫీడర్ కాలువ క్రాస్ రెగ్యులేటర్ వద్ద చంద్రబాబు కృష్ణా జలాలకు జలహారతి, క్రాస్ రెగ్యులేటర్ గేట్లను ఎత్తి నీరు వదలనున్నారు. అందుకోసం రెగ్యులేటర్లకు నాలుగు గేట్లను బిగించారు. వాటిని ఆపరేటింగ్ చేసే సిస్టంను బిగించే పని చేస్తున్నారు. కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చేందుకు కాలువలో మెట్లను నిర్మాణ కోసం పొక్లెయిన్‌లతో గుంతలు తీస్తున్నారు. ఆ కాలువ పక్కన ఉన్న మట్టిని టిప్పర్లతో వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు. మరో రెండు రోజుల్లో వాటిని పూర్తి చేసే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు.

**పనులను పరిశీలించిన మంత్రి**

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న సందర్భంగా అక్కడ జరుగుతున్న తుది దశ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ట్రాక్టర్లతో భారీ ర్యాలీ**

ప్రతిష్టాత్మక వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం, నీటి విడుదలను పురస్కరించుకుని, మార్కాపురం ప్రాంతంలో రైతులు, కూటమి నాయకులు భారీ ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. వందలాది అలంకరించిన ట్రాక్టర్లతో కూడిన ఈ భారీ ర్యాలీ బెస్తవారిపేట వై-జంక్షన్ వద్ద ప్రారంభమై కుంభం గచ్చుకాలువ వద్ద ముగిసింది. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఈ ర్యాలీకి నాయకత్వం వహించి, రైతులతో కలిసి ఉత్సాహంగా పాల్గొనడంతో పశ్చిమ ప్రకాశం ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీ కార్యక్రమంలో కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పశ్చిమ ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజల, రైతాంగపు దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను ఎన్నడూ లేని విధంగా వేగవంతం చేశారు. నాడు ఇదే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, మళ్లీ ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈనెల 31వ తేదీన వెలిగొండ జలాలను జాతికి అంకితం చేస్తూ విడుదల చేయనుండటం ఎంతో శుభపరిణామం. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెలిగొండ నిర్వాసితుల కష్టాలను గుర్తించి, వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది" అని తెలిపారు.

## ఇక స్మార్ట్‌గా ఐటీఐ పాఠాలు

-మొదటిపేజీ తరువాయి

మారుతున్న పరిశ్రమల అవసరాల తగ్గట్లుగా ఐటీఐ విద్యార్థులకు అదనపు నైపుణ్యాలు నేర్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే వారి కోసం ప్రత్యేకంగా డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం 'భారత్ స్కిల్స్ యాప్'ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. నేటి ఆధునిక యుగంలో కాలేజీకి వచ్చామా? పాఠాలు విన్నామా? వెళ్లామా? ఇలా అయితే ప్రస్తుతకాలంలో ఉద్యోగం దొరకడం చాలా కష్టం. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంతోటు పనిలో నేర్పు, నైపుణ్యాలు ఉంటేనే కొలువులు దొరుకుతున్నాయి. మరోవైపు జీవితంలో త్వరగా స్థిరపడాలనుకునేవారు ఐటీఐల బాట పడుతున్నారు. దీంతో కేంద్రం మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ సహకారంతో 'భారత్ స్కిల్స్ యాప్'ను రూపొందించింది. తద్వారా ఐటీఐల్లో బోధనను స్మార్ట్‌గా మార్చారు. విద్యార్థులు సులభంగా చదువుకోవడానికి, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ యాప్ దోహదపడుతుంది. తమ కోర్సులు సులభంగా చదువుకోవడానికి మంచి మార్కులు తెచ్చుకోవడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధ్యాపకులు చెబుతున్నారు.

**విద్యార్థులకు ఉపయుక్తం :**

భారత స్కిల్స్ యాప్‌లో ఐటీఐ విద్యార్థులకు సంబంధించిన అన్ని విభాగాల పుస్తకాలు, చిన్న చిన్న ప్రశ్నలు(బిట్ బ్యాంకులు) అందుబాటులో ఉంటాయి. పుస్తకాలు కొనుగోలు చేయడం ఆర్థికభారం అనుకునే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. విద్యార్థులు ఖాళీ సమయాల్లో యూట్యూబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ తరగతులను వినేందుకు అనుకూలంగా ఉంటుంది. ఎగ్జామ్ ప్రిపేరేషన్?, క్వశ్చన్ బ్యాంకును యాప్‌లో చూసుకోవచ్చు.

తెలుగు, ఆంగ్లం, హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషల్లో మెటీరియల్ అందుబాటులో ఉంది. అంతేకాక ఫ్యాక్టరీల్లో ఖాళీలు, అర్హతలు తదితర వివరాలు కూడా తెలుసుకునే వీలుంది. ఐటీఐ కోర్సు పూర్తిచేయగా విద్యార్థులు అప్రెంటిస్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఆయా వివరాలూ యాప్‌లో అందుబాటులో ఉంటాయి. స్మార్ట్‌ఫోన్ కలిగిన విద్యార్థులు గూగుల్ ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లాగిన్ కోసం ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఉపయోగిస్తే సరిపోతుంది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మొత్తం 17 ప్రైవేట్, 7 ప్రభుత్వ ఐటీఐ కాలేజీలు ఉన్నాయి. వీటిలో సుమారు 2650 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులందరూ యాప్‌ను సద్వినియోగం చేసుకునేలా కళాశాలల బాధ్యులు అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు ఈ యాప్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని నెల్లూరులోని వెంకటేశ్వరపురం ఐటీఐ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## జనవరి 1 నుంచి సంజీవని

-మొదటిపేజీ తరువాయి



ఏఐ ఆధారిత సాంకేతికతతో స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు సమగ్ర వైద్య సేవలు అందించేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవన విధానంపై అవగాహన పెంచాలని సూచించారు. ఏఐ డాక్టర్ సేవలను విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలని, డేటా భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల మొబైళ్లకు నేరుగా ఆరోగ్య సమాచారం, అప్‌డేట్స్ చేరేలా వ్యవస్థను అభివృద్ధి చేయాలని చెప్పారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, వైద్య సిబ్బందికి శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టళ్లతో అనుసంధానం వంటి చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సంజీవని అమలుతో చిత్తూరులో హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం నియంత్రణలోకి వచ్చినట్లు, డయాబెటిస్ కేసుల్లో 16 శాతం తీవ్రత తగ్గినట్లు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల వినియోగం కూడా పెరిగిందన్నారు. సంజీవని సేవలపై నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని పేర్కొన్నట్లు తెలిపారు. ఆస్పత్రుల్లో శానిటేషన్‌తో పాటు ఔట్‌సోర్సింగ్ సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. సమర్థవంతంగా సేవలు అందించని సంస్థలను తొలగించేలా విధానం రూపొందించాలని సూచించారు. ఆయుర్వేదం, హోమియోపతి, యోగా, ప్రాణాయామంతో పాటు ఆధునిక వైద్య విధానాలను సమన్వయం చేసుకోవాలని అన్నారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బారికేడ్లు తొలగించి అన్ని బస్సులనూ ఆపాలి





## ఆర్టీసీని డిమాండ్ చేసిన సిపిఐ

## బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 26

గరిడేపల్లి బస్టాండ్‌లోకి మి ర్యాలగూడ వైపు వెళ్లే బస్సులను కూడా రప్పిం చాలని,బస్టాండ్‌లో కనీస మౌలిక వసతులు కల్పించాలని డి మాండ్ చేస్తూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బస్టా ండ్ ఆధునీకరణను ఆహ్వానిస్తున్నామని, అయితే ప్రస్తుతం కేవలం కోదాడ వైపు వెళ్లే బస్సులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారని తెలిపారు. రోడ్డు మధ్యలోని డివైడర్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి,మిర్యాలగూడ వైపు వెళ్లే బస్సులను కూడా బస్టాండ్‌లోకి వచ్చేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఒకవైపు బస్సులు రాకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అలాగే బస్టాండ్‌లో తాగునీరు,శౌచాలయాలు లేకపోవడంతో ముఖ్యంగా మహిళా ప్రయాణికులు తీవ్రంగా అవస్థలు పడుతు న్నారని,తక్షణమే బాత్రూంలు,మంచినీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజన్ రెడ్డి,పోకల ఆంజనేయులు, పంగ సైదులు,ప్రతాని సైదులు,బొందయ్య,శేషయ్య పాల్గొన్నారు.

# దక్కిలి మండలంలో పలు పెళ్లి వేడుకల్లో పాల్గొన్న నేదురమల్లి రాంకుమార్ రెడ్డి

స్వర్ణ సాగరం దక్కిలి (ఆగస్టు 26)

తిరుపతి జిల్లా దక్కిలి మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో వైసీపీ నాయకుడు నేదురమల్లి రాంకుమార్ రెడ్డి పాల్గొని నూతనవధూవరులనుఆశీర్వదించారుఆయన వెంట దక్కిలి మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కమ్మపల్లి గ్రామంలో దూడల రాఘవులు కుమారుడి రాజేంద్ర, వివాహ వేడుకకు, అదే గ్రామానికి చెందిన ఆలూరు అంకయ్య మనవరాలి ధరణి,వివాహ కార్యక్రమానికి నేదురమల్లి రాంకుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సంగనపల్లి గ్రామంలో జానికిరామయ్య కుమార్తె లక్ష్మి రాజేశ్వరి,వివాహ వేడుకలో కూడా పాల్గొని నూతన



దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించిన నేదురమల్లి రాంకుమార్ రెడ్డి, నూతన వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వచ్చిన వైసీపీ నాయకులు వైసీపీ మండల కన్వీనర్ చింతల. శ్రీనివాసులు రెడ్డి, కమ్మపల్లి వైసీపీ సీనియర్ నాయకులు నర్రావుల. వేణుగోపాల్ నాయుడు, దేవలపల్లి నారాయణరెడ్డి, వెలికల్లు మధు రెడ్డి, మాధవాయపాలెం శ్రీహరి రెడ్డి,కొత్తపల్లి మాజీ సర్పంచ్ పోలయ్య, బాలాజీ, బాబు నాయుడు, కొల్లాపూడి. వేణు, దామెర్ల. ప్రసాద్ నాయుడు, నీలకంఠం. సురేష్,మురళి నాయుడు,పలువురు నాయకులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలకు ఆయన హాజరు కావడంతో ఆయా కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# జిల్లా సి ఐ టి యూ ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన రేణిగుంట మండలం దీప



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 26

బుధవారం రోజు పుత్తూరులో జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నూతన జిల్లా కమిటీకి రేణిగుంట మండలం నుండి పి దీప జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అనేకమంది ఆడపిల్లలు ఉన్నతమైన చదువుకొని ఉద్యోగాలు లేకుండా ఆటోలు నడుపుతున్న సంగతి అందరికి తెలిసిందే అని ఇంట్లో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందుల వల్ల అనేకమంది మహిళలు రోడ్డు మీదకు వచ్చే ఆటోలు నడుపుతున్నారు వీరందరూ కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు ఆటో తీసుకొని రోడ్డు మీదకు వస్తే అనేక రూపాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు ఆటోలో సంపాదించింది సాయంత్రానికల్లా గేట్లు కట్టడం పెనాల్టీలో కట్టడం సరిపోతా ఉంది ఒకపక్క ఆటో ఫైనాన్స్ వాళ్ళు అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారు మహిళ ఆటో డ్రైవర్ల కి భద్రత కోసం వీరందరికీ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సబ్సిడీ లోన్లు ఇచ్చి ప్రభుత్వం ఆటోలు కొనివ్వాలని తద్వారా మహిళలందరూ కూడా కుటుంబాలకు అండగా నిలవగలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సిఐటియు యూనియన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# 108 లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం!

## సకాలంలో స్పందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు.

స్వర్ణసాగరంపొదలకూరుఆగస్టు26



మండలంలోని పులికల్లు గ్రామం, ఎస్టీ కాలనీకు చెందిన ఓ నిండు గర్భిణీకు మంగళవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అత్యవసర సేవ విభాగం 108 కు సమాచారం అందించారు. 108 వారు హుటాహుటిన గ్రామానికి చేరుకొని గర్భిణిను పొదలకూరు సి.హెచ్.సి కు తరలిస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 వారే వైద్యం చేయగా ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్యం కోసం పొదలకూరు ఆసుపత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 వారు తెలిపారు. సకాలంలో మెరుపు వేగంతో స్పందించిన 108 సిబ్బంది ఈ.ఎమ్.టి తిరుపాలు, పైలెట్ సురేష్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సూళ్లూరుపేట--నాయుడుపేటకు ఈఎంయూ రైళ్ల పొడిగింపుపై వెంకయ్య నాయుడుకు వినతి

## ప్రయాణికుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్తానన్న వెంకయ్య

## నాయుడుపేట రైల్వే ప్రయాణికుల సమస్యపై కదిలిన నాయకులు

నాయుడుపేట(స్వర్ణ సాగరం)ఆగస్టు 26:




మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడును వెంకటాచలంలోని స్వర్ణ భారతి ట్రస్ట్ అతిథి గృహంలో పలువురు బీజేపీ నాయకులు, రైల్వే ప్రయాణికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం కలిశారు.బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లకాయల విజయభాస్కర్, మాజీ జిల్లా కార్యదర్శి చెంచు కృష్ణయ్య, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొప్పాల సుబ్రహ్మణ్యం ఈ భేటీలో పాల్గొన్నారు.సదరన్ రైల్వే ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. మస్తానయ్య, ఉపాధ్యక్షులు ఆర్. రాఘవన్ (రవి), కార్యదర్శి పేర్నాటి జోసెఫ్, ఆర్గనైజర్ కంకిపాటి కిరణ్ కుమార్ కూడా వెంకయ్య నాయుడును కలిశారు.ప్రధానంగా సూళ్లూరుపేట నుంచి నాయుడుపేట వరకు ఈఎంయూ (లోకల్) రైళ్లను పొడిగించాలని విజయభాస్కర్ వెంకయ్య నాయుడుకు విజ్ఞప్తి చేశారు.ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాయుడుపేట వరకు లోకల్ రైళ్లను పొడిగిస్తే పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు.ప్రయాణికుల సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని వెంకయ్య నాయుడు హామీ ఇచ్చారు.ఈ విషయమై రైల్వే శాఖ ఉన్నతా ధికారులతో పాటు సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లా డేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజా రవాణాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.వెంకయ్య నాయుడు సానుకూలంగా స్పందించడంపై రైల్వే ప్రయాణికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సూళ్లూరుపేట నాయుడుపేట మధ్య ఈఎంయూ సర్వీసుల పొడిగింపు కోసం తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని వారు తెలిపారు.ఈ భేటీతో నాయుడుపేట రైల్వే ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు మరింత బలం చేకూరిందని నాయకులు పేర్కొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా షబ్బీర్ ఆధ్వర్యంలో అన్నదానం

## పేదలు, బిచ్చగాళ్లకు భోజన ప్యాకెట్లు పంపిణీ

## సేవా కార్యక్రమాలతో పండుగ స్ఫూర్తిని చాటిన షబ్బీర్

నాయుడుపేట(స్వర్ణ-సాగరం)ఆగస్టు26

నాయుడుపేట పట్టణంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.నాయుడుపేట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉన్న బిచ్చగాళ్లకు షబ్బీర్ భోజన ప్యాకెట్లను స్వయంగా అందజే శారు.పండుగ వేళ పేదలు, నిరుపేదల ఆకలి తీర్చడం తనకు ఎంతో సంతృప్తినిచ్చి ందని షబ్బీర్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రేమ, సోదరభావం, సేవా స్ఫూర్తికి ప్రతీక అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు పేదలకు అండగా నిలవాలని షబ్బీర్ పిలుపునిచ్చారు.సమాజంలో అవసరంలో ఉన్నవారికి చేయూత అందించడమే నిజమైన మానవ త్వమని ఆయన పేర్కొన్నారు.పండుగను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమా లతో జరుపుకోవాలని షబ్బీర్ ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా



నాయుడుపేట ప్రజలకు,ముస్లిం సోదరు లకు మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంది.

RNI : APTEL/26/A2367
OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి
తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# డోర్నకల్లో ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు



స్వర్ణసాగరం డోర్నకల్ ఆగస్టు 26

మానవ సేవే మాధవ సేవగా భావించిన మహనీయురాలు మదర్ తెరిసా జయంతి వేడుకలు డోర్నకల్ పట్టణంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీ వారి ఆధ్వర్యంలో బుధువారం ఘనంగా నిర్వహించారు. పేదలు, అనాథలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి, తన జీవితాన్ని మానవ సేవకు అంకితం చేసిన మదర్ తెరిసా సేవలను మున్సిపల్ చైర్పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు కొనియాడారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని నిరుపేదలు, ఆపన్నులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు.మానవత్వం, సేవాభావం, ప్రేమ, కరుణతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు సహాయం అందించారు. మదర్ తెరిసా చూపిన సేవా మార్గం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను కొనసాగించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఝాన్సీ, మదర్ తెరిసా ఫౌండేషన్ సభ్యులు మొత్తయ్య , వైస్ చైర్ పర్సన్ మాధ లావణ్య శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్,మాజీ చైర్మన్ వీరన్న,కౌన్సిలర్లు ఎల్లవుల సువర్ణ హరికృష్ణ ,గారే రమేష్, హేమలత,వీరన్న,రాము,బి ఆర్ వీరస్వామి, కో ఆప్షన్ శీలం భాగ్య లక్ష్మి శ్రీనివాస్,ఏపూరి కృష్ణ, సుశీల్ కుమార్, ప్రవీన్ ,వేణు, మాతంగి అనిల్, దాసరి నాని, అశ్వక్ తదితరులు ఉన్నారు

# పేట సీనియర్ విలేకరులకు సన్మానం

సూళ్లూరుపేట,స్వర్ణ సాగరం ఆగస్టు 27 :



సూళ్లూరుపేట నియోజకవర్గంలో విశిష్ట సేవలు అందిస్తున్న సీనియర్ విలేకరులకు బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఘన సన్మానం జరిగింది.సూళ్లూరుపేట సీనియర్ విలేకరులు వేలూరు రమణయ్య,ఉగ్గ మూడి ఆనంద్ సేవలను గుర్తించిన తిరుపతికి చెందిన ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ రుయా ఆసుపత్రి సూపరెంట్ డా.బాదూరు మనోహర్ శాలువాలు కప్పి,ప్రశంసాపత్రం,మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ విలేకరుల సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జర్నలిస్ట్ కవి,రచయిత,సేవకులు అరవ జైపాల్,తిరుపతి పాలిటెక్నికల్ విశ్రాంత లెక్చరర్ కాపీరెడ్డి కృష్ణారెడ్డి,రుయా ఆసుపత్రి ప్రొఫెసర్,సర్జన్ డా.రోజా రమణి,ప్రజా కళావేదిక మహిళా అధ్యక్షురాలు రాళ్లపల్లి రజిని,ప్రధాన కార్యదర్శి రుక్మిణి రెడ్డి,కవిత్రిని,రచయిత్రి కరణం విమల,జగదీష్ తదితరులు పాల్గొన్నారు .

# భక్తిశ్రద్ధలతో మాత్రమే వినాయకుని మంటపాలు ఏర్పరచాలి

## - సీఐ ఎస్ జయచంద్ర

## డీజేలు, ఆర్కెస్ట్రాలు పూర్తిగా నిషేధం.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 26

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని రేణిగుంట పట్టణంలో వినాయక విగ్రహాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాల ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు, నిమజ్జన ఊరేగింపును ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఉన్నతాధికారులు జారీ చేసిన సూచనలు, నిబం ధనలను నిర్వాహకులకు వివరి ంచారు. ఊరేగింపు సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని అధికారులు కోరారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రేణిగుంట అర్బన్ పరిధిలో వినాయక ఉత్సవాల సందర్భంగా డీజేలు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలను పూర్తిగా నిషేధించినట్లు సీఐ జయచంద్ర తెలిపారు. నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించి, ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

swarna sagaram_Swarna sagaram.qxd 8/26/2026 10:57 PM Page 2



# పాదలకూరులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

స్వర్ణ సాగరంపొదలకూరు ఆగస్టు 26

ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన మిలాద్ ఉన్ నబీ వేడుకలు పొదలకూరులో బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, కరుణ, సోదరభావం, శాంతి, మానవతా విలువలను స్మరించుకున్నారు. పలువురు మతపెద్దలు ప్రవక్త సందేశాలను వివరిస్తూ ప్రసంగించారు.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేడుకలు శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించడంతో పాటు పలుచోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వంతో మెలగాలని మతపెద్దలు పిలుపునిచ్చారు.

## బంగారుపాళ్యం లో జరిగే శ్రీ కృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలకు బంగారుపాళ్యం సీఐ కి ఆహ్వానం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 25



త్రైత సిద్ధాంతం– ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుక లు, ఊరేగింపు సెప్టెంబర్ నెల 9 వ తేది బంగారుపాళ్యం మండలంలో జరుగును ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికల ను బుధువారం బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు కు అందజేసి ఊరేగింపు కు ఆహ్వానించడం జరిగింది అనంతరం కార్యాలయ సిబ్బంది వారిని రమ్మని ఆహ్వానించడం జరిగింది సంతోషంగా తప్పక వస్తామని అన్నారువేదిక:– బంగారుపాలెం రాజావీధి లో 4 వ తేదీ నుండి పూజలు చేసి సెప్టెంబర్ 9 వ తేదీ మధ్యాహ్నం ఊరేగింపు ఉంటుందిఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ధనుంజయ, డి.బాలాజీ,వాణీశ్రీ,లత, హేమంత్,ఉదయ్, రేణుకాదేవి,నారాయణ , ఈశ్వర్,కిట్టు,లత, విమలమ్మ,నాగమ్మ, కుమారి,చాముండేశ్వరి, జ్యోతి,రెడ్డమ్మ లు పాల్గొన్నారు

# శ్రీ వ్యాసాశ్రమం శతాబ్ది ఉత్సవాలు వాయిదా...

స్వర్ణసాగరం ఏర్పేడు, ఆగస్టు 26:

ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమంలో ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకు నిర్వహించనున్న శతాబ్ది ఉత్సవాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.పోలీస్ బందోబస్తు కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.ఆశ్రమ పాలకవర్గం, మాజీ విద్యార్థులు, భక్తుల మధ్య కొనసాగుతున్న వివాదాలు ఇంకా పరిష్కారం కాలేదని అధికారులు తెలిపారు.గత జూలై 25న చోటుచేసుకున్న ఘర్షణతో పాటు సోషల్ మీడియాలో పరస్పర ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.అలాగే రానున్న టీటీడీ బ్రహ్మోత్సవాలు, వినాయక చవితి తదితర పండుగల బందోబస్తు కారణంగా పోలీస్ సిబ్బంది కొరత ఉందన్నారు.దీంతో ప్రస్తుత తేదీల్లో ఉత్సవాలు నిర్వహించకుండా వాయిదా వేసుకోవాలని సూచించారు.2026 క్యాలెండర్ సంవత్సరంలో మరో అనుకూల తేదీని నిర్ణయించుకుని ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు.కొత్త తేదీలను ఖరారు చేసే ముందు కార్యక్రమ వివరాలు, భక్తుల అంచనా సంఖ్య తదితర సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించాలని సూచించారు.ఇరు వర్గాలు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని అధికారులు హెచ్చరించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

## మానవత్వంతో గర్భిణికి పునర్జన్మ..

కోవూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 26:



ఆపదలో ఉన్న గర్భిణిని ఆదుకొని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరోసారి తన దయార్థ హృదయాన్ని చాటుకున్నారు... వివరాల్లోకి వెళితే..

బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు కొత్తకాలవ గిరిజనవాసానికి చెందిన ఐదో నెల గర్భిణి ఇంట్ల వెంకటరమణ తీవ్రమైన జ్వరంతో అస్వస్థతకు గురవడంతో, కుటుంబ సభ్యులు ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఆమెను నార్త్ రాజుపాలెంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు అక్కడ డాక్టర్ సలహాతో నెల్లూరు లోని ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం డబ్బులు చెల్లించలేక 24వ తేదీ సాయంత్రం 5–6 గంటల ప్రాంతంలో డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నప్పటికీ, అదే రోజు రాత్రి 10:30 గంటల సమయంలో విరేచనాలు, తెల్లవారుజామున వరుసగా వాంతులు కావడంతో ఆమె ఆరోగ్యం క్షీణించింది. పరిస్థితి విషమించడాన్ని గమనించి 25వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటకు స్థానిక ఏఎన్ఎం రమాదేవి, తదితరులు స్థానిక బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడ పరీక్ష చేసిన వైద్యులు రక్తంలో ప్లేట్‌లెట్లు 19,000కి పడిపోయాయని గుర్తించి నెల్లూరు పెద్ద ఆస్పత్రికి (జీజీహెచ్) వెళ్లాలని సూచించడంతో పాటు వెంటనే అంబులెన్స్ మాట్లాడి మధ్యాహ్నం 1:30 గంటలకు నెల్లూరు జీజీహెచ్‌కు పంపించారు. జీజీహెచ్‌లో రాత్రి 7:00 గంటలకు పరీక్షలు చేయగా ప్లేట్‌లెట్లు 12,000కి పడిపోయి, క్రియేటినిన్, పొటాషియం పెరగడం వల్ల కార్డియాక్ అరెస్ట్ అయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే బయట ప్లేట్‌లెట్స్ వెతకాలని డాక్టర్లు అత్యవసరంగా చెప్పడంతో బాధితుల బంధువులు రెడ్ క్రాస్, ఇతర బ్లడ్ బ్యాంకుల నంబర్లకు ఫోన్లు చేసినా ఎక్కడా ప్లేట్‌లెట్స్ లభించలేదు. ఆ సమయంలో నారాయణ ఆస్పత్రిలో ప్లేట్‌లెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిసినా, ఆస్పత్రి బయటకు ఇవ్వమని చెప్పడం, బాధితురాలికి ఆరోగ్యశ్రీ లేకపోవడం, ఆర్థిక స్థితి అత్యంత నిరుపేద కావడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడగా, ఈ విషయాన్ని బుచ్చిరెడ్డిపాలెం పార్టీ గ్రామీణ అధ్యక్షులు బెజవాడ జగదీష్ వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సంగతి తెలిసిన వెంటనే స్పందించిన

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ...**రెండు ప్రాణాలు కాపాడటమే మన ప్రాధాన్యం, ఎంత ఖర్చయినా ఆస్పత్రిలో చేర్పించండి అని చెప్పారు . ఎమ్మెల్యే గారి ఉదారత మరియు ఆదేశాలతో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్, బెజవాడ జగదీష్ దగ్గరుండి నారాయణ ఆస్పత్రిలో మాట్లాడి బిల్లులు చెల్లించి చికిత్స ప్రారంభించగా, 25వ తేదీ రాత్రి 4 ప్యాకెట్ల ప్లేట్‌లెట్స్, 26న ప్లాస్మా (రాణూ) ఎక్కించడంతో ప్లేట్‌లెట్ల సంఖ్య 24,000కి పెరిగి, తీవ్ర ప్రమాదం నుంచి బయటపడి ప్రస్తుతం బాధితురాలు కళ్లు తెరిచి మాట్లాడే స్థితికి వచ్చి నిలకడగా కోలుకుంటున్నారు. ఆపద సమయంలో దైవంలా స్పందించి రెండు ప్రాణాలను నిలిపిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తుండగా, గర్భిణికి పునర్జన్మ ప్రసాదించిన ఎమ్మెల్యే గారికి డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ కి బెజవాడ జగదీష్, ఏఎన్ఎం రమాదేవి మరియు బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పూడికుప్పంలో మోడల్ అంగన్‌వాడీ భవనం ప్రారంభం

సూళ్లూరుపేట/తడ,స్వర్ణసాగరం ఆగస్టు 27:



తడ మండలం పూడికుప్పం గ్రామంలో సెయింట్ గోబైన్ సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో రూ 34 లక్షలతో నిర్మించిన మోడల్ అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ ప్రారంభించారు.చిన్నారులకు మెరుగైన వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్య,పోషకాహారం,సంరక్షణ సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో,ఈ మోడల్ అంగన్‌వాడీ భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.సెయింట్ గోబైన్ సంస్థ సి.ఎస్.ఆర్ కార్యక్రమంలో భాగంగా పూడికుప్పం గ్రామానికి చిన్నారుల కోసం మోడల్ అంగన్వాడి భవనాన్ని నిర్మించడం,9 సోలార్ లెడ్ లైట్లను అందించి,గ్రామస్తులు రాత్రివేళ అసౌకర్యానికి గురి కాకుండా మెరుగుపరచడంలో ఇవి ఉపయోగపడతాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో పరిశ్రమల సి.ఎస్.ఆర్ భాగస్వామ్యంతో మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామని,విద్య,ఆరోగ్యం,తాగునీరు,పారిశుద్ధ్యం,గ్రామీణ మౌలిక ఆధునిక సదుపాయాలతో అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపడతామని శాసనసభ్యురాలు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పరిశ్రమల సి.ఎస్.ఆర్ సహకారం తోడైతే గ్రామాల్లో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించగలమన్నారు.పూడికుప్పం గ్రామంలో చిన్నారుల కోసం మోడల్ అంగన్‌వాడీ భవనం మరియు సోలార్ లెడ్ లైట్లు అందించిన సెయింట్ గోబెన్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ.ఈ కార్యక్రమంలో సెయింట్ గోబెన్ సంస్థ ప్రతినిధులు,సంబంధిత శాఖ అధికారులు,కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,అంగన్‌వాడీ సిబ్బంది,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిత్తూరు పట్టణము నందు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన చిత్తూరు 1 టౌన్ పోలీసులు

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 25



సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ నుండి దర్గా కూడలి వరకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ చిన్నపెదయ్య.జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ శ్రీ జె.వెంకటనారాయణ ఆధ్వర్యంలో సురక్షిత చిత్తూరు మీ భద్రత మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా చిత్తూరు 1 టౌన్ సీఐ శ్రీ చిన్న పెద్దయ్య సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు భద్రతా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేరాల నివారణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, గుర్తు తెలియని వస్తువులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–112కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, పోలీసు–ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత బలోపేతం చేసి "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" లక్ష్యాన్ని విజయవంతంగా అమలు చేయగలమని సీఐ శ్రీ చిన్న పెద్దయ్య తెలిపారు.

# సి.హెచ్.ఎస్. ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక భరోసా..



స్వర్ణ సాగరం న్యూస్, చిట్వేలి

చిట్వేలి మండలం లో సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న చిట్వేల్ హెల్ప్‌లైన్ సొసైటీ (సి.హెచ్.ఎస్.) మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. సంస్థ సభ్యులకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకు అమలు చేస్తున్న సి.హెచ్.ఎస్. ఇన్సూరెన్స్ పద్ధతి ద్వారా ఇటీవల మృతి చెందిన సాయి కళాశాల వ్యవస్థాపకులు నూకా శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.విద్యా రంగంలో తనదైన సేవలతో ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచిన శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులు, విద్యార్థులు, శ్రేయోభిలాషుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. సభ్యత్వం అంటే కేవలం ఒక సంస్థలో భాగం కావడం కాదు.. కష్టకాలంలో ఒక కుటుంబానికి మరో కుటుంబం అండగా నిలవడం" అనే గొప్ప సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.సి.హెచ్.ఎస్. అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ విధానం సభ్యుల కుటుంబాలకు ఆపదకాల భరోసాగా నిలుస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సభ్యుడు మరణించిన సమయంలో కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సి.హెచ్.ఎస్. సేవా సంస్థ ప్రతినిధులు మన్నూరు భాస్కర్ రెడ్డి, గాడి ఇంతియాజ్ అహ్మద్, పులపుత్తూరు సురేష్ నాథ్, బొంతల శివ నాగేశ్వరరావు, గాల శివారెడ్డి, రోళ్ళ మోహన్ రాయల్, విశ్రాంత ఉపాధ్యాయుడు రంగారెడ్డి తదితరులు నూకా శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "సేవ అంటే కేవలం సహాయం చేయడం కాదు.. అవసరమైన సమయంలో ఒక కుటుంబానికి 'మేమున్నాం' అనే భరోసా ఇవ్వడం" అని తెలిపారు.

# పాలమానమ్మ తల్లి ఆలయ పునఃప్రారంభానికి శంకుస్థాపన

స్వర్ణసాగరం ఏర్పేడు , ఆగస్టు 26



ఏర్పేడు మండలంలోని సరస్వతికండ్రిగ గ్రామంలో శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామదేవత పాలమానమ్మ తల్లి ఆలయ పునఃప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయం 4.30 నుంచి 5 గంటల మధ్య వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గ్రామ పెద్దలు, ప్రజలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే. చెంగారెడ్డి, ఏ. చెంగారెడ్డి, సి. రంగారెడ్డి, ఆర్. బత్తిరెడ్డి, సి. బత్తిరెడ్డి, కే. గోపిరెడ్డి, టీ. సుబ్రహ్మణ్యం రెడ్డి, బి. రవి, ఎస్. సుబ్రహ్మణ్యం, బి. నాగయ్య, సి. ప్రకాష్, ఏ. అయోధ్య, బి. బతెయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్. మురగారెడ్డి, ఆర్. రాంబత్తిరెడ్డి, సి. ఈశ్వర్ రెడ్డి, ఏ. ధనంజయులు, సి. జయరామయ్య, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా.. కష్టాల్లో తోడుగా.. జనసేన భరోసా

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్





వాగివేడు హరిజనవాడలో బాధిత కుటుంబాలను పరామర్శించిన దండి నరేంద్రశ్రీకాళహస్తి మండలం వాగివేడు హరిజనవాడలో ఇటీవల అనారోగ్యం, ప్రమాదాలతో ఇబ్బ ందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలను జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకుడు దండి నరేంద్ర పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కుని, కష్టకాలంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన 43 ఏళ్ల రామసుబ్బమ్మ దశదిన కర్మలో పాల్గొన్న దండి నరేంద్ర, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న 38 ఏళ్ల చిట్టిబాబును పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని, పూర్తిగా కోలుకునేందుకు మరికొంతకాలం విశ్రాంతి, పౌష్టికాహారం అవసరమని తెలిపారు.అదేవిధంగా వైరల్ ఫీవర్, రక్తంలో ఇన్ఫెక్షన్‌తో పాటు పలు అవయవాల పనితీరులో సమస్యలు ఎదుర్కొన్న 34 ఏళ్ల యుగంధర్‌ను కూడా పరామర్శించారు. ప్రస్తుతం ఆయన వేగంగా కోలుకుంటున్నారని, పూర్తిస్థాయిలో ఆరోగ్యానికి చేరుకునేందుకు మరికొన్ని వారాల సమయం అవసరమని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మూడు కుటుంబాలతో మాట్లాడిన దండి నరేంద్ర, "కష్టకాలంలో జనసేన మీకు అండగా ఉంటుంది. అవసరమైన సమయంలో అన్ని విధాలా సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం. ఏ సహాయం అవసరమైనా నన్ను సంప్రదించవచ్చు" అని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన నాయకులు ధన, వెంకటరమణ, సుధీర్, రవి, దినేష్, వినోద్, భాను, శ్రీనివాసులు, నరసింహులు, పెంచలయ్య, వెంకటయ్య, వంశీ, బాలరాజు, మణి, శివ, అంకయ్య, సుబ్బయ్య, గురవయ్య, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరి వసంత్ కుమార్ కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 25



చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ భార్య శిల్ప, పిల్లలు మోక్ష శ్రీ, డమరకేశ్వర్ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోన్లో వీడియో కాల్ ద్వారా పరామర్శించి మాట్లాడారు. బుధవారం మధ్యాహ్నం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఫోన్ చేయించి వసంత్ కుమార్ భార్య పిల్లలతో మాట్లా డించారు.సీఎం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్త వసంత్ కుమార్ మృతి తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, తెలుగుదేశం పార్టీ, నేను మీకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. అన్నివేళలా అండగా నిలుస్తా మన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలని, పిల్లలను బాగా చూసుకోవాలన్నారు. ఏ అవసరం ఉన్నా వారికి అండగా ఉండాలని ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ కు చెప్పారు.వీలు చూసుకుని పిల్లలను తన వద్దకు తీసుకురావాలని ఎమ్మెల్యేకి సూచించారు.

swarna sagaram_Swarna sagaram.qxd 8/26/2026 10:57 PM Page 3



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15905



# బంగారుపాళ్యం లో జానపద పాటల శిక్షణా తరగతులు ప్రారంభం

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 25**

బుధువారం జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బంగారుపాలెం మండల కేంద్రం. పాత విజేత స్కూల్ ప్రాంగణం నందు చిత్తూరు జిల్లా స్థాయి ఎంపిక చేసిన గాయని గాయకులకు పాటల శిక్షణ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం. విజేత స్కూల్ కరస్పాండెడ్ . శ్రీ గజేంద్ర జ్యోతి ప్రజ్వల నాతో. ప్రారంభించారు.ఈ పాటల శిక్షణ నాలుగు రోజులు పాటు26-8-2026నుండి 29-8-2026 వరకు జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుఅ. జగన్మోహన్ రావు గాయనీ గాయకులకు .ఇవ్వనున్నారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ. జానపద పాటలు పల్లె పాటలు అభ్యుదయ పాటలు దేశభక్తి పాటలు భక్తి పాటలు సామాజిక చైతన్య గీతాలపై ఈ నాలుగు రోజుల పాటు శిక్షణ ఉంటుందని.జానపద వృత్తి కళాకారుల సంఘం లో ఇప్పటివరకు ఎంపిక చేసినగాయని గాయకులకు ఈ శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పాటల శిక్షణకు




అతిథులుగా విచ్చేసిన. కార్మిక సంఘాల నాయకులు గంగరాజు మాట్లాడుతూ. రోజు రోజుకు కనుమరుగవుతున్న పల్లె కళలను వెలుగులోనికి తీసుకురావడానికి. ప్రజల పాటలు దేశభక్తి పాటలు. సామాజిక చైతన్య గీతాలు పై. మన జిల్లాలో శిక్షణ ఇవ్వడం మంచి పరిణామం అని.ఇది అభినందించదగ్గ విషయమని. తెలిపారు. ఈ పాటల శిక్షణ కార్యక్రమానికి నాలుగు రోజులపాటు జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తారు. జిల్లా నాయకులు జానపద వృత్తి కళాకారుల సంఘం బాధ్యులు అయిన.కేఎస్ రామచంద్రన్. రవికుమార్. రాజేందర్ నాయుడు. చిన్న మాస్టారు విక్రమ్ మాస్టర్ మనీ మాస్టర్ నాగరాజు మాస్టర్ సునీతమ్మ. శ్రీదేవమ్మా ప్రభావతమ్మమహేష్ మాస్టర్.సుందర్ రాజువరదరాజులు మాస్టర్.. పల్లిపట్టు స్కూలు హెడ్మాస్టర్.ఆర్ముగం. తిరుత్తని స్కూల్ రిటైర్డ్ హెడ్మాస్టర్. జానపద వృత్తి కళాకారుల సంఘం చిత్తూరు జిల్లా కమిటీవారి ఆధ్వర్యంలో పాటల పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ పాటల శిక్షణకు జిల్లా వ్యాపితంగా 50 మందికి పైగా గాయనీ గాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపుకు ఎస్ఐకు ఆహ్వానం



**స్వర్ణసాగరం ఏర్పేడు, ఆగస్టు 26:**

త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, ఊరేగింపునకు ఏర్పేడు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ను ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సానుకూలంగా స్పందించి తప్పక హాజరవుతానని తెలిపారు. సెప్టెంబర్ 4 నుంచి చింతలపాలెంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 8న మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీకృష్ణుడి ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదికశ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షుడు చింత సుబ్రహ్మణ్యం, ధనుంజయులు పాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణకు సీనియర్ డీసీఎం గా పదోన్నతి

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణకు గుంతకల్ రైల్వే డివిజన్ సీనియర్ డీసీఎంగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పదోన్నతి లభించడంతో అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టీఐ (ఎఫ్ఆర్టీఐ) రాయలసీమ జోనల్ తిరుపతి జిల్లా శాఖ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.రైల్వే శాఖలోని వివిధ కీలక హోదాల్లో బాధ్యతాయుతంగా పనిచేస్తూ రైల్వే శాఖకు, ప్రయాణికులకు, యాత్రికులకు, ప్రజలకు కుప్పాల సత్యనారాయణ అందించిన సేవలను గుర్తించి ఈ అదనపు బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని ఎఫ్ఆర్టీఐ నేతలు పేర్కొన్నారు. డిప్యుటేషన్‌పై సీబీఐ అధికారిగా, సీనియర్ రైల్వే లైజన్ ఆఫీసర్‌గా, సికింద్రాబాద్ హెడ్‌క్వార్టర్స్‌లో చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా ఆయన నిజాయితీ, అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది యాత్రికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధను ఎఫ్ఆర్టీఐ నాయకులు ప్రశంసించారు. రైల్వే అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ రవాణా సిబ్బంది, కార్మికులు, కర్షకులు, శ్రామికులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు రైల్వే సేవలు మరింత అందుబాటులో ఉండేలా ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.తిరుపతి



కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటుకు తన అధికార పరిధిలో సహకరిస్తూ, ఉమ్మడి చిత్తూరు--తిరుపతి జిల్లాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న సత్యనారాయణకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లభించాలని నాయకులు ఆకాంక్షించారు.ఎఫ్ఆర్టీఐ జాతీయ సహాయ కార్యదర్శి కె. అజయ్ ప్రసన్న కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి.సి.ఎస్. రాయల్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఎంప్లాయీస్ అధ్యక్షులు గుణశేఖర్, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, తిరుమల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు పి. నాగరాజు రాయల్, నగర్ సెక్రటరీ శివ, టౌన్ కమిటీ అధ్యక్షులు జి. వేణు, పట్టణ కమిటీ సెక్రటరీ బి. రఘుపతి తదితర ఎఫ్ఆర్టీఐ నాయకులు, యాక్టివ్ సభ్యులు పాల్గొని కుప్పాల సత్యనారాయణను అభినందించారు

# హుజూర్ నగర్‌లో ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

## డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు





**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 26**

సాయం చేయడానికి డబ్బు కాదని, మంచి మనసు ఉండాలని డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తెలిపారు.మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఉన్న జిప్సీ అనాథ ఆశ్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ఆశ్రమంలోని అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే నినాదంతో మదర్ థెరిసా సమాజానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. వేరే దేశం నుండి వచ్చి కలకత్తా మురికివాడల్లో అనాథలకు చదువు చెప్పడంతో పాటు వికలాంగులకు, కుష్టు రోగులకు కన్న తల్లిలా సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలో ఐకమత్యానికి పవిత్రమైన ప్రేమే మార్గమని ఆమె చాటిచెప్పారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యుడు అలవాల నరేష్,జిప్సీ అనాథ ఆశ్రమ అధ్యక్షుడు ధన్ పాల్,ఆశ్రమ పిల్లలు పాల్గొన్నారు.

# 67 లక్షలతో గ్రావెల్ రోడ్డుకు భూమిపూజ





**సూళ్లూరుపేట,స్వర్ణ సాగరం ఆగస్టు 27 :**

సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏళ్ల తరబడి రహదారి కోసం పడి కాపులు కాస్తున్న గ్రామాల ప్రజలకు సరైన రహదారి లేని కొరతను తీర్చనున్నట్లు సూళ్లూరుపేట శాసనసభ్యులు తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అభివృద్ధి,ప్రజలకు మౌలిక వసతుల,గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేసి నవ్యాంధ్రగా తీర్చిదిద్దడం మా కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని సూళ్లూరుపేట శాసనసభ్యులు డా.నెలవల విజయశ్రీ తెలిపారు.వివరాల మేరకు బుధవారం సూళ్లూరుపేట మండలం ఆటకానికితిప్ప గ్రామంలో పెర్నాడు రోడ్డు వద్ద గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ₹67 లక్షల నిధులు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఆటకానితిప్ప-పెర్నాడు మార్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యలు తీవ్ర ఇబ్బందికరంగా



మారిందని గ్రామాల ప్రజలు స్థానిక శాసనసభ్యురాలు దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ67 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ రహదారి పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయన్నారు.ఏళ్ల తరబడి రాకపోకలకు సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తామని శాసనసభ్యురాలు హామీ ఇచ్చారు.రహదారులు,భవనాలు నిర్మాణ శాఖ,అటవీ శాఖలకు డీజీపీఎస్ సర్వే నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు,సర్వే ప్రక్రియ పూర్తయిన వెంటనే పరవేష్ పోర్టల్ ద్వారా అవసరమైన అటవీ శాఖ అనుమతుల కోసం కృషి చేస్తామని స్థానిక ప్రజలకు తెలిపారు.త్వరలో పేర్నాడు రహదారికి శాశ్వత పరిష్కారం చూపెడతామని గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రస్తుతం ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని శాశ్వత పరిష్కారం కోసం అటవీ శాఖ అనుమతుల ప్రక్రియను పూర్తి చేసి,ఆటకానితిప్ప నుండి పెర్నాడు వరకు ఉన్న గ్రామాల ప్రజలకు శాశ్వత రహదారి పరిష్కారం చూపెడతామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అనుసంధానమైన రహదారి మెరుగుపరచడం,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు,కూటమి నాయకులు,ప్రజాప్రతి నిధులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహమ్మద్ బోధనలు శాంతి, సోదరభావం, మానవత్వానికి మార్గదర్శకం-షేక్ జలీల్ అహ్మద్

## మీలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు

## జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో నార్త్ గిరిజన కాలనీలో అన్నవితరణ కార్యక్రమం

**స్వర్ణసాగరం కోట (ఆగస్టు 26)**





మీలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని కోట మండల టీడీపీ నేత,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నార్త్ గిరిజన కాలనీలో ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ పేదల కడుపు నింపడమే నిజమైన పండుగ అని భగవంతునిపై విశ్వాసాన్ని కేవలం ప్రార్థనలకు పరిమితం చేయకుండా పేదలకు సేవ చేయడం మీలాద్-ఉన్-నబీ ఆధ్యాత్మికత కలిగిన నాడు ఇలాంటి కార్యక్రమం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అయన తెలిపారు. పండుగ ఆనందం ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో అన్నవితరణ కార్యక్రమం నార్త్ గిరిజన కాలనీ లో ఏర్పాటు చేశామని తెలిపారు. పండుగ రోజున తమను గుర్తించి అన్నదానం నిర్వహించడంపై కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ సభ్యులు,కోట మండలం ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మదర్ థెరిసా స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు: బేతెస్థ ఫౌండేషన్

## ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ

## సంస్థ చైర్మన్ దుర్గం కరుణ

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 26**

మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లోని 500 మంది రోగులకు బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రెడ్ పాకెట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు.సంస్థ చైర్మన్ దుర్గం కరుణ నేతృత్వంలో నిర్వాహకులు వార్డుల వారీగా తిరుగుతూ ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు మాట్లాడుతూ, మదర్ థెరిసా స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఆమె జయంతి రోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం ఆల్





ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మదర్ థెరిసా సోషల్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కో-చైర్మన్ బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ, 1950లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించి 45 ఏళ్ల పాటు పేదలు, అనాథలు,రోగులకు మదర్ థెరిసా అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. మానవాళికి ఆమె చేసిన సేవలకు గాను 1962లో పద్మశ్రీ, 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతరత్న పురస్కారాలు లభించాయని వివరించా రు.కార్యక్రమం నిర్వహణకు సహకరించిన హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పోరిక శ్రావణ్ కుమార్, వైద్యులు, నర్సులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరి ంటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఐ. కామేశ్వర్, బైరు వెంకన్న గౌడ్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ జాటోత్ డేవిడ్ రాజు, దయానంద్ వల్లపట్ల, దుర్గం అంజి, బచ్చల కూరి విక్రమ్, సుధాకర్, పేతురు, అబ్రాహాము తదితరులు పాల్గొన్నారు.

# బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు


**హైదరాబాద్ :** ఏడేళ్ల విరామం అనేది చిన్న విషయం కాదు, ముఖ్యంగా విస్తృతంగా వాణిజ్యం చేసుకుంటూ, సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా తరచుగా విభేదించే రెండు పొరుగు దేశాలైన భారత్, చైనాల విషయంలో ఇది మరింత ముఖ్యమైనది. ఇప్పుడు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనపై వార్తలు వస్తున్నాయి. ఆయన సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కానున్నారు. ఆయనతో పాటు సుమారు 400 మంది అధికారులతో కూడిన ఒక పెద్ద ప్రతినిధి బృందం రావచ్చని సమాచారం. హోటళ్లను సమీక్షిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యటన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అయినప్పటికీ, షీ భారతదేశానికి వస్తున్నారని బీజింగ్ ఇంకా ప్రకటించలేదు. సన్నాహాలు ఇంత విస్తృతంగా ఉంటే, ప్రకటనలో ఎందుకీ ఆలస్యం? చివరి నిమిషం వరకు చైనా తన వ్యూహాలను గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తోందా? లేక మోదీ, షీల మధ్య ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అజెండా ఇంకా ఖరారు కాలేదా? మీడియా నివేదికల నుంచి వస్తున్న కొన్ని వార్తల తర్వాత ఈ ప్రశ్నలు మరింత పెద్దవిగా మారాయి. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారతదేశాన్ని సందర్శించారు. ఆయన మహాబలిపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు . సముద్ర తీరంలో ఇద్దరు నాయకులు ఉన్న ఫోటోలు వార్తల్లో ప్రముఖంగా నిలిచాయి. అప్పటి వాతావరణం భిన్నంగా ఉండేది. కొన్ని నెలల తర్వాత, గాల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలో భారత, చైనా సైనికులు మరణించారు. సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరు దేశాలు భారీ సంఖ్యలో సైనిక బలగాలను మోహరించాయి. చైనా యాప్‌లపై భారత్ కఠిన చర్యలు చేపట్టింది. పెట్టుబడులు, వాణిజ్యం కూడా కష్టంగా మారాయి. అక్టోబర్ 2024లో గస్తీలు , దళాల ఉపసంహరణపై కొంత ఒప్పందం కుదిరింది. చర్చలు పునఃప్రారంభమయ్యాయి, కానీ సంబంధాలలో ఏర్పడిన చీలిక మాత్రం నయం కాలేదు. ఇప్పుడు, ఒకవేళ షీ భారతదేశానికి వస్తే, ఆయన విమానం కేవలం ఒక విదేశీ అతిథిని మాత్రమే తీసుకురాదు. అది తనతో పాటు ఏడేళ్ల ఉద్రిక్తతను, గాల్వాన్ లోయ జ్ఞాపకాలను, భవిష్యత్తుపై ఎన్నో ఆశలను కూడా తీసుకువస్తుంది.ప్రపంచ వాణిజ్యం చుట్టూ ఒక కొత్త ఘర్షణ మొదలవుతోంది. అమెరికా ఒత్తిడి పెరిగింది. చైనా కొత్త మార్కెట్లను, బలమైన భాగస్వాములను కోరుకుంటోంది. భారతదేశం ఒక ప్రధాన ప్రపంచ మార్కెట్ , గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా కూడా మారింది. భారతదేశంతో ఘర్షణలు కొనసాగించడం చైనాకు కూడా ప్రయోజనకరం కాదు, ముఖ్యంగా అది బహుముఖంగా ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో. అందుకే షీ సంభావ్య పర్యటన ఆకస్మిక స్నేహ సంకేతం కాదు. అది చైనాకు ఒక అవసరం కావచ్చు. అయితే, తన సంబంధాలను చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్న ఏకైక దేశం చైనా మాత్రమే కాదు. సరిహద్దులో నిరంతర ఉద్రిక్తతను భారత్ కూడా కోరుకోవడం లేదు. దీర్ఘకాలిక సైనిక మోహరింపులు ఖర్చుతో కూడుకున్నవి. వాణిజ్య అనిశ్చితి భారతీయ కంపెనీలపై కూడా ప్రభావం చూపుతుంది ఇద్దరూ సంభాషణ కోరుకుంటున్నారు. తేడా ఒక్కటే, ఇద్దరూ తమ తమ పద్ధతుల్లో మాట్లాడాలని కోరుకుంటున్నారు.చైనా జాతీయ జాతకం అక్టోబర్ 1, 1949 నాటిది. దాని లగ్నం మకర రాశి. సెప్టెంబర్ 2026లో, గురు గ్రహం దాని జాతకంలో ఏడవ ఇంట్లో ఉంటుంది.దేశ జాతకంలో ఏడవ ఇల్లు ఇతర దేశాలతో సంబంధాలను మరియు ముఖాముఖి



సంభాషణలను సూచిస్తుంది. ఇక్కడ గురు గ్రహం బలమైన స్థానం, ప్రధాన అంతర్జాతీయ వేదికలపై చైనా భాగస్వామ్యాన్ని పెంచగలదు. మరో ముఖ్యమైన సూచన ఏంటంటే, చైనా జాతకంలో ఆగస్టు 25 నుంచి అక్టోబర్ 2 వరకు గురు ముద్రా దశ అమలులో ఉంటుంది. ఈ కాలం విదేశీ సంబంధాలు, పెద్ద సమూహాలు , దౌత్యపరమైన విజయాలతో ముడిపడి ఉంటుంది. ఇదే కాలంలో బ్రిక్స్ సదస్సు జరుగుతోంది. ఈ యాదృచ్ఛికతను విస్మరించలేము.సెప్టెంబర్‌లో చైనా రాశిఫలాలు ప్రధాన విదేశీ పర్యటనలు, ఉన్నత స్థాయి చర్చలకు అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ఇది షీ భారతదేశ పర్యటనకు ఉన్న అవకాశాలను బలపరుస్తుంది. అయితే, ఇక్కడ చేసిన విశ్లేషణ చైనా జాతీయ రాశిఫలాలను ప్రతిబింబిస్తుంది కానీ షీ వ్యక్తిగత రాశిఫలాలను కాదు కాబట్టి, దీనిపై ఒక నిశ్చయాత్మక నిర్ధారణకు రాలేము.భారతదేశ జాతకం వృషభ లగ్నం. సెప్టెంబరులో, గురు గ్రహం పొరుగువారు, సమాచార మార్పిడి చర్చలకు సంబంధించిన తృతీయ భావంలో ఉంటుంది. దీని అర్థం, న్యూఢిల్లీ చర్చల నుంచి వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కానీ కథ ఇక్కడితో ముగియదు. భారతదేశ జాతకంలో, ఆ సమయంలో ఏడవ ఇంటికి సంబంధించిన రాహువు ముద్రా దశ ప్రభావంలో ఉంటుంది. రాహువు విదేశీ కార్యకలాపాలను పెంచుతుంది, కానీ అన్ని విషయాలపై స్పష్టతను ఇవ్వదు. ప్రజలు ఒకటి చెబుతుండగా, తెర వెనుక మరొకటి జరుగుతూ ఉండవచ్చు.ఈ కారణంగానే పర్యటన ప్రకటన ఆలస్యం కావచ్చు. మోదీ-షి జిన్‌పింగ్ సమావేశపు అజెండా కూడా చివరి నిమిషంలో మారవచ్చు. ఒక కీలక ప్రకటనపై చర్చ జరిగే అవకాశం కూడా ఉంది, కానీ దాని ఫలితం పరిమితంగానే ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, భారత్ తలుపులు తెరుస్తుంది, కానీ అప్రమత్తతను మాత్రం తగ్గించుకోదు.షీ రాకతో సరిహద్దు వివాదం పరిష్కారమవుతుందనడానికి ఎలాంటి సూచన లేదు. గ్రహాలు చర్చలకు సహకరిస్తున్నాయి, కానీ అవి తక్షణమే విశ్వాసాన్ని పునరుద్ధరిస్తున్నట్లు కనిపించడం లేదు. అవును, సరిహద్దులో సైనికుల ఘర్షణల ఘటనలను నివారించడానికి కొత్త పద్ధతులను కనుగొనవచ్చు. సైనిక అధికారుల మధ్య సమావేశాలు పెరగవచ్చు. గస్తీ నియమాలను మళ్లీ చర్చించవచ్చు. దీని అర్థం ఏంటంటే, సెప్టెంబర్‌లో ఒక పరిష్కారం దొరకకపోవచ్చు, కానీ పరిష్కారానికి ఒక కొత్త మార్గం దొరకవచ్చు. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇద్దరు నాయకులు కరచాలనం చేసినంత మాత్రాన వాస్తవ నియంత్రణ రేఖ వద్ద అంతా పరిష్కారమైనట్లు కాదు.భారతదేశంలో ఉపయోగించే మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు మరియు సౌర పరికరాలలోని అనేక భాగాలు చైనా నుంచి వస్తాయి. మెరుగైన సంబంధాలు వస్తువుల సరఫరాను సులభతరం చేయడంతో పాటు భారతీయ పరిశ్రమలకు అనిశ్చితిని తగ్గించగలవు. అయితే, మొబైల్ ఫోన్లు లేదా కార్లు వెంటనే చౌకగా మారతాయని చెప్పడం తప్పు. పన్నులు, డాలర్ విలువ, కార్పొరేట్ నిర్ణయాలు కూడా ధరలను నిర్ణయిస్తాయి. తక్షణ ప్రభావాలు ఇతర ప్రాంతాలలో కనిపించవచ్చు. ప్రత్యక్ష విమాన సర్వీసులు పెరగవచ్చు. వీసా నిబంధనలు సడలించబడవచ్చు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు , యాత్రికుల రాకపోకలు సులభతరం కావచ్చు. ఇవి చిన్న అడుగులుగా అనిపించవచ్చు, కానీ రెండు దేశాల మధ్య దెబ్బతిన్న నమ్మకం తరచుగా ఇలాగే తిరిగి ఏర్పడుతుంది.భారత్, చైనా జాతకాలు సెప్టెంబర్‌లో చర్చలు జరుగుతాయని బలంగా సూచిస్తున్నాయి. షీ జిన్‌పింగ్ కూడా పర్యటించే అవకాశం ఉంది, బహుశా మోదీతో విడిగా సమావేశం కావచ్చు. కొన్ని చిన్న నిర్ణయాలు కూడా వెలువడవచ్చు. అయితే, ఈ జాతకం ఒక హెచ్చరికను కూడా అందిస్తోంది. చైనా చెప్పే మాటలను, క్షేత్రస్థాయిలో చేసే పనులను వేరువేరుగా విశ్లేషించాలి. అందువల్ల, సెప్టెంబర్ 12న షీ భారతదేశానికి రావడం ఈ కథకు ముగింపు కాదు. అది కేవలం ఆరంభం మాత్రమే అవుతుంది. సమావేశం తర్వాతే అసలైన సమాధానం వస్తుంది.

# 11 విమానశ్రయాల అభివృద్ధికి పీపీపీ

**న్యూఢిల్లీ :** దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న సంగతి తెలిసిందే. అందుబాటు ధరల్లో ప్రయాణాలు చేసే అవకాశం కల్పించడం, పెరుగుతున్న ఆదాయం, బిజీ షెడ్యూల్స్ ఏదైనా కారణం కావొచ్చు కాలం గడుస్తున్న కొద్దీ విమానాశ్రయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల్లో మౌలిక వసతుల్ని మరింత అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతి, వారణాసి సహా మొత్తం 11 విమానాశ్రయాల్ని ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదన సిద్ధమైంది. ఆగస్ట్ 4న జరిగిన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. సుమారు 50 ఏళ్ల రాయితీ కాలానికి ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ ఎయిర్‌పోర్టుల్ని అప్పగించాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ కోసం ప్రైవేట్ సంస్థలు దాదాపు రూ. 8622 కోట్ల మేర పెట్టుబడుల్ని పెట్టాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ విమానాశ్రయాల్ని మొత్తం 5 బండిల్స్‌గా విభజించి, ప్రతి బండిల్‌ను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. దీంట్లో భువనేశ్వర్- హుబ్బళ్లి బండిల్‌కు అన్నింటికంటే ఎక్కువగా రూ. 2725 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. వారణాసి- గయా- కుషీనగర్ బండిల్‌కు రూ. 2467 కోట్లు, రాయ్‌పూర్- ఔరంగాబాద్‌కు రూ. 1496 కోట్ల పెట్టుబడి పడుతుందని తెలుస్తోంది. ఇక తిరుపతి- తిరుచిరాపల్లి ఒక బండిల్‌లో ఉండగా వీటి విస్తరణకు రూ. 1411 కోట్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. చివరగా అమృత్‌సర్- కాంగ్రా బండిల్‌కు రూ. 523 కోట్ల పెట్టుబడి అవసరమవుతుంది. ఈ విధానంలో పెద్ద విమానాశ్రయాల్ని చిన్న ఎయిర్‌పోర్ట్స్‌తో కలిపి ఒక బండిల్‌గా రూపొందిస్తున్నారు.విమానాశ్రయాల నిర్వహణ మొత్తం కొద్ది సంస్థల చేతుల్లోనే ఉండకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు



తీసుకుంటోంది. ఒకే బిడ్డర్‌కు ఎన్ని విమానాశ్రయ బండిల్స్ ఇవ్వాలనే అంశంలో పరిమితి విధించాలని నిర్ణయించింది. ఇక్కడ ఒకే సంస్థకు ఎక్కువ ప్రాజెక్టులు దక్కితే భారీగా అప్పులు చేయడం వల్ల ఎదురయ్యే ఆర్థిక సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. అయితే ఒకే సంస్థకు ఎన్ని బండిల్స్ ఇవ్వాలనే విధానంపై ఇంకా తుది నిర్ణయం మాత్రం తీసుకోలేదు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన తర్వాత ఇప్పటికే ఆమోదం పొందిన మూలధన వ్యయంతో పాటు విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన అదనపు పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. గతంలో 2019లో కూడా విమానాశ్రయాల ప్రైవేటీకరణకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అప్పుడు 6 విమానాశ్రయాల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు బిడ్డింగ్ నిర్వహించగా, అదానీ గ్రూప్ అన్ని విమానాశ్రయాల్ని దక్కించుకుంది. ఇదే సమయంలో ఇప్పుడు దేశీయ విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్, దిల్లీ విమానాశ్రయాల విస్తరణకు కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయి. హైదరాబాద్ విమానాశ్రయం విస్తరణ కోసం సుమారు రూ. 13800 కోట్లు, దిల్లీ విమానాశ్రయం కోసం రూ .5600 కోట్లు పెట్టుబడులు పెట్టే ప్రణాళికలు ఉన్నాయి

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**కమాన్ పూర్** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి-2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం

**కమాన్ పూర్** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిద్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

### వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి :** ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుంటారని, వారికి తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు కూడా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అన్ని అనుమతులు మరియు అవసరమైన పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు విశ్వసనీయమైన రవాణా సదుపాయాన్ని అందించాలని అన్నారు.రాపిడో సేవల ప్రారంభంతో పట్టణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు తెలిపారు.ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు.వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ౹ాఒఔ రమేష్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి కృష్ణ , ఏర్పుల రవి, పాల రవి, రఘు , మైనార్టీ నాయకులు రహీం, వాక్ఫ్‌బోర్డ్ సభ్యులు, రఫిక్ సలీం, ఖీం సభ్యులు జహంగీర్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం ఇర్ఫాన్ జమీల్ ఆయుబ్ ఖాన్ కైసర్ తదితరులు పాల్గొన్నారు



# కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం

ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' ( తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డాయ్‌రా

కరీనాకపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'డాయ్‌రా'. మేఘనా గుల్జార్ దర్శకురాలు. ఈ నెల 31న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భిన్న ధృవాల్లాంటి ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ ఓ కేసు పరిశోధనలో ఎదుర్కొన్న సవాళ్లు, నేరాన్ని వారిద్దరు చూసే దృష్టికోణం నేపథ్యంలో కథ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని, ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతిలాల్ గాడా పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# టైటిల్ తెలిసేది ఆరోజే!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి రా కార్తీక్ దర్శకుడు. నిన్నేపెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జునకు జోడీగా నటించిన టబూ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. నాగార్జున పుట్టినరోజైన ఆగస్ట్ 29న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు బుధవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అభిమానులు పండుగ చేసుకునేలా అద్భుతమైన టైటిల్‌ని ఈ సినిమాకు నిర్ణయించినట్టు వారు చెప్పారు. ఈ టైటిల్ గ్లింప్స్‌లోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు కూడా వెల్లడికానున్నాయని వారు పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# నా లైఫ్‌లో అదే రోమాంచకం

'ఈ సినిమా నేను చూశాను. చాలా బావుంది. హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి పాత్రలో నటించి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల పాత్రలు చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్కనుంచి వీళ్లను చూస్తున్నట్టు అనిపిస్తుంది. కథ విన్నప్పుడు ఎంతగా నవ్వానో, చూస్తున్నప్పుడు అంతకంటే ఎక్కువగా నవ్వాను. మా భద్రకాళి పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రాలన్నింటికీ సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్లే వచ్చాయి. రాబోతున్న 'స్పిరిట్'కి కూడా 'ఏ' సరిఫికెట్టే వస్తుంది. కానీ ఈ సినిమా వల్ల మా సంస్థకు తొలిసారి క్లీన్ యు/ఏ సర్టిఫికెట్ రానున్నది. సినిమా అంతా ఓ ఫ్లోలో కామెడీతో వెళ్తుంది. ఫ్యామిలీస్‌తో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. నా లైఫ్‌లో 'రోమాంచకం' అంటే ప్రభాస్ అన్నతో సినిమా చేయడమే' అని అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా అన్నారు. ఆయన సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్‌రెడ్డి వంగా మాట్లాడారు. ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారని కథానాయిక అనంతిక సనిల్‌కుమార్ అన్నారు. భద్రకాళీ పిక్చర్స్‌లో రానున్న ఫన్ అండ్ క్యూట్ ఎంటర్‌టైనర్ ఇదని హీరో సుమంత్ ప్రభాస్ నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీవోపీ పవన్ పప్పుల, సంగీత దర్శకుడు వాసుకి వైభవ్, కాస్ట్యూమ్ డిజైనర్ సంకీర్తన కూడా మాట్లాడారు.



# కర్ణాటక సంగీతం నేపథ్యంలో

ప్రకాష్‌రాజ్, మేక శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లగుసాని, సుష్మితశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను సుస్మిత కొణిదెల నిర్మించారు. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎనిమిది ఎపిసోడ్‌లలో మ్యూజికల్ డ్రామాగా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. కర్ణాటక సంగీత సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, సంఘర్షణ నేపథ్యంలో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దామని మేకర్స్ తెలిపారు. తాను ఈ సినిమాలో కర్ణాటక సంగీత పండితుడు శాస్త్రి పాత్రలో కనిపిస్తానని, సంగీతం ప్రజలను ఎలా ఏకం చేస్తుందో తెలిపే అంశాన్ని ఈ సిరీస్‌లో అద్భుతంగా చూపించారని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆర్టిస్టులంతా ఈ కథకు ప్రాణం పోశారని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు.



Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367